## క్లుప్తంగా

### శబరిమలకు మాలధారులు



పాదయాత్రగా బయలుదేరిన స్వాములు

**తుక్కుగూడ:** తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన అయ్యప్ప మాలధారులు గురువారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇరుముడులు కట్టుకుని తుక్కుగూడ నుంచి శబరిమలకు పాదయాత్రగా బయలుదేరారు. భక్తులకు అన్నదానం చేశారు. మహేశ్వర నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

### నేడు బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**కందుకూరు:** మండల కేంద్రంలో నేడు(శుక్రవారం) బీఆర్‌ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం మంత్రి సబితారెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కొత్తగూడ చౌరస్తాలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సామ నర్సింహారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో 11 గంటలకు కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### కాంగ్రెస్ నాయకుడికి నివాళి



దేవిడ్ పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న పారిజాత నర్సింహారెడ్డి, తదితరులు

**మహేశ్వరం:** మహేశ్వరానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిడ్ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గురువారం పీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి దేవిడ్ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మేయర్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు అల్లెకుమార్, లాజర్, పాండు, నారాయణ, దశరథ్‌నాయక్, తిరుపతయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

### ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

**మహేశ్వరం:** పండుగలు, ఉత్సవాలను గ్రామస్తులంతా ఐకమత్యంగా జరుపుకోవడం అభినందనీయమని మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడ గ్రామ సర్పంచ్ చంద్రయ్యగౌడ్ అన్నారు. గ్రామంలో పునర్నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయానికి తన వంతు సహాయంగా రూ.7 లక్షలు గురువారం గ్రామంలో జరిగిన అమ్మవారి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని విరాళం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్యగౌడ్ మాట్లాడుతూ.. అంతా కలసిమెలసి ఉండి ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తిరుపతి రెడ్డి, గుర్రంపల్లి మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

### హెచ్‌సీఏ అధ్యక్షుడికి ఘన సత్కారం

**హస్తినాపురం:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అర్శనపల్లి జగన్‌మోహన్‌రావును అసోసియేషన్ కార్యాలయంలో గురువారం రంగారెడ్డి జిల్లా బీఆర్‌ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నర్సింహారావు పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాశం శ్రీధర్, వెంకట్‌రెడ్డి, నాగార్జునగౌడ్, శ్రీకాంత్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### రైతు బజార్లలో కూరగాయల ధరలు

**వనస్థలిపురం:** సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమోటా 17, వంకాయ 23, బెండ 23, పచ్చిమిర్చి 40, కాకర 23, బీర 18, క్యాబేజీ 18, ఫ్రెంచిబీన్స్ 65, క్యారెట్ 40, దొండ 13, చిక్కుడు 35–45, గోకర 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 45, ఆలు 21, దోస 13, సొర 9, పొట్ల 13, ఉల్లిగడ్డ 40, చామగడ్డ 40. శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

### వైద్య విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

**దిల్‌సుఖ్‌నగర్:** మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన అనాథ విద్యార్థి రమావత్ హనుము ఎంబీబీఎస్ కోర్సు పూర్తి చేసేందుకు అవసరమైన మొత్తం డబ్బును తాము సమకూరుస్తానని ఎన్‌ఆర్‌ఐ చింతల రజినీకాంత్ హామీ ఇచ్చారని అనాథ విద్యార్థి గృహం అధ్యక్షుడు మార్గం రాజేష్ తెలిపారు. హనుము మొదటి సంవత్సరం అడ్మిషన్, హాస్టల్ ఫీజుల కోసం ఆయన రూ.75 వేల ఆర్థిక సాయం పంపించారన్నారు. సరూర్‌నగర్‌కు చెందిన చింతల రజినీకాంత్ ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారని తెలిపారు.

# సబితారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

**హుడాకాంప్లెక్స్:** మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి మంత్రి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమని బీఆర్‌ఎస్ నాయకులు లోకసాని కొండల్‌రెడ్డి అన్నారు. గురువారం సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సబితా గెలుపుపై గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా నిలబడదామని, మంత్రి సబితారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. పనిచేసే ప్రభుత్వానికి అండగా నిలబడదామని పిలుపునిచ్చారు.



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు

**బీఆర్‌ఎస్ పలువురి చేరిక**

**మీర్‌పేట:** మీర్‌పేట కార్పొరేషన్ 29వ డివిజన్‌కు చెందిన బీజేపీకి కార్యకర్తలు మాజీ ఎంపీటీసీ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో గురువారం మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం శ్రీనునాయక్ మాట్లాడుతూ.. కోట్ల రూపాయల నిధులతో మంత్రి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, నియోజకవర్గ అభివృద్ధి సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమన్నారు. అభివృద్ధిని కోరుకునే వారంతా రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మీర్‌పేట కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్‌గౌడ్, కార్పొరేటర్ నర్సింహ, యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు శ్రీరాం, రాజు, సాలయ్య, సత్తయ్య తదితరులు ఉన్నారు.

# త్వరలో బీజేపీలో చేరుతా..



సమావేశంలో మాట్లాడుతున్న దశరథ, కురుమ సంఘం నాయకులు

• సిద్దాల దశరథ

**మీర్‌పేట:** మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నేత సిద్దాల దశరథ త్వరలో బీజేపీలో చేరనున్నట్లు స్పష్టం చేశారు. గురువారం మీర్‌పేటలో కురుమ సంఘం నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పార్టీని నమ్ముకున్న తనకు గత కార్పొరేషన్ ఎన్నికలలో బీఆర్‌ఎస్ టికెట్ ఇవ్వకపోవడంతో రెబల్‌గా పోటీ చేశానన్నారు. నాలుగేళ్లుగా తనకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తూ, బీఆర్‌ఎస్‌ను నమ్ముకున్న వారిని పట్టించుకోవడం లేదని వాపోయారు. తన సొంత నిర్ణయం మేరకే బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించారు. తనకు మద్దతుగా నియోజకవర్గంలోని కురుమ సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరతారని అన్నారు. ఈ సమావేశంలో కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తయ్య, ఆకులమైలారం ఎంపీటీసీ పాండు, ముచ్చర్ల ఎంపీటీసీ మల్లేష్, గుమ్మడవెల్లి సర్పంచ్ ప్రభాకర్, సంఘం బాలాపూర్ మండల అధ్యక్షుడు రమేష్, సంఘం నాయకులు ఆగమయ్య, పాండు, శ్రీను, మహేష్, శ్రీశైలం, శ్రీను పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ఫిర్యాదు అవివేకం



వనస్థలిపురం పనామా చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

**వనస్థలిపురం:** తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎన్నికల నేపథ్యంలో నిలిపి వేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంపై బీఆర్‌ఎస్ నాయకులు భగ్గుమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గురువారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసి ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల అమలును అడ్డుకోవాలని చూడటం అవివేకమని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధిచెప్తారని, మళ్లీ బీఆర్‌ఎస్‌నే ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

◆ బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో, మన్సూరాబాద్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో, హయత్‌నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. హస్తినాపురంలో డివిజన్ అధ్యక్షుడు ఆందోజు సత్యంచారి ఆధ్వర్యంలో, కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ జీవీ సాగర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ ఆధ్వర్యంలో, నాగోలు చౌరస్తాలో డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, ఉపాధ్యక్షుడు గవ్వ శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో, చంపాపేట డివిజన్ కర్మన్ ఘాట్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు నల్లా రఘుమారెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు.

# పాషా, నరహరికి ఘన నివాళి



పాషా నరహరిలకు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కందుకూరు:** మండల కేంద్రంలోని కామ్రేడ్ పాషా, నరహరిల 34వ వర్ధంతిని గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాంచందర్ మాట్లాడుతూ....కామ్రేడ్ పాషా, నరహరిని భూస్వామ్య మతోన్మాద గుండాలు 1986 అక్టోబర్ 26న హత్య చేశారన్నారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంతో పాటు రంగారెడ్డి జిల్లాలో అనేక గ్రామాల్లో ఎర్ర జెండాను విస్తరిస్తూ భూపోరాటాలు చేశారని కొనియాడారు. కార్మికులు, కర్షకుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని యువత ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బి.శ్రీనివాస్, సీపీఎం నాయకులు బుట్టి బాల్‌రాజు, ఎ.కుమార్, ఆర్.శేఖర్, కుమార్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రసేనారెడ్డి ప్రమాణ స్వీకారానికి తరలిన నేతలు



గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఇంద్రసేనారెడ్డిని సన్మానిస్తున్న రమేష్‌రెడ్డి



శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్ రెడ్డి



అభినందిస్తున్న సిద్దాల ఐలయ్య

**మలక్‌పేట:** త్రిపుర గవర్నర్‌గా నల్లు ఇంద్రసేనారెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు మలక్‌పేట/ఎల్బీనగర్ నియోజకవర్గాల నుంచి పలువురు బీజేపీ నేతలు అగర్తలా వెళ్లారు. మలక్‌పేట నుంచి భాగ్యనగర్ జిల్లా ప్రధానకార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, కోశాధికారి తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి, సీనియర్ నేతలు బి.నర్సింహ, బొక్క మధుసూదన్‌రెడ్డి, మూసారంబాగ్ అధ్యక్షుడు కొప్పుల దినేష్, వనస్థలిపురం డివిజన్ బీజేపీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, నాగోలు డివిజన్‌కు చెందిన సీనియర్ నేత సిద్దాల ఐలయ్య వెళ్లారు. ప్రమాణ స్వీకారం అనంతరం రాజ్‌భవన్‌లో ఇంద్రసేనారెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్‌ఎస్ విజయానికి కృషి

• జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



నియామక పత్రాలు అందజేస్తున్న దశరథ్‌నాయక్, పరమేశ్

**కడ్తాల్:** కార్యకర్తలు కష్టపడి పనిచేసి బీఆర్‌ఎస్ విజయం కోసం కృషి చేయాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చరికొండ, పల్లెచెలక గ్రామాల్లో వారు పర్యటించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్ ఆధ్వర్యంలో చరికొండ 209, 211, 212 బూత్ కమిటీలను, పల్లెచెలక 210 బూత్ కమిటీని పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు క్రమశిక్షణతో పనిచేయాలని, ఈ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన బూత్ కమిటీలకు నియామక పత్రం అందజేశారు. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, లోకేశ్, ఉప సర్పంచ్ నరేశ్, నర్సింహగౌడ్, మధు, రాజు, చత్రు పాల్గొన్నారు.

### అత్యధిక మెజార్టీ లక్ష్యం

**యాచారం:** మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం పర్యటించి పార్టీ ము ఖ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో బూ త్‌ల వారీగా గెలుపుకోసం పని చేయాలని సూ చించారు. మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపుపై భ రో సా ఉందని, అత్యధిక మెజార్టీయే రాబట్టాలని ఆయన అన్నారు.

# ఎల్బీనగర్‌ను మరింత అభివృద్ధి చేస్తా..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్‌బీనగర్:** అభివృద్ధి విషయంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గం ఎంతో ప్రగతి సాధించిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గ ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. అనంతర పలువురు ఎస్సీ ఉపకులాల నాయకులు మాట్లాడుతూ, త్వరలో జరిగే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డిని భారీ మెజారీతో గెలిపిస్తామన్నారు. ఎస్సీ ఉపకులాల సమన్వయ కమిటీ నాయకులు చిరంజీవి, రమేష్, జోగురాములు, యాదగిరి, శివశంకర్, రాజేందర్, హరిబాబు, బాలాజీ, గైక్వాడ్, బాలసుందరి, ప్రమీల, అనిత,శ్రీధర్, సరోజ, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉంటాం



బాధిత కుటుంబాలకు సాయం చేస్తున్న దశరథ్‌నాయక్



గట్టుఇప్పలపల్లిలో ఆర్థిక సహాయం చేస్తున్న బీజేపీ నాయకులు

• ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్

**కడ్తాల్:** పేద ప్రజలతో పాటు, వివిధ సమస్యలతో బాధపడుతున్న బాధితులకు అండగా సేవలందించేందుకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని చరికొండ గ్రామంలో అనారోగ్యంతో నీలాల వసంత, జయమ్మ మృతి చెందారు. బాధిత కుటుంబాలను గురువారం రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు రూ.5 వేల చొప్పున రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఉప సర్పంచ్‌లు నరేశ్, వినోద్, నర్సింహాగౌడ్, సాబేర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి:** మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. బీజేపీ నేత తల్లోజు ఆచారి పిలుపు మేరకు, గురువారం జిల్లా కార్యదర్శి శానమోని పాండు 50 కేజీల బియ్యం, నగదు మృతుడి కుటుంబానికి సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మణరావు, జంగయ్య, రమేశ్, ఈదమయ్య, విజయ్, పవన్, మోహన్, రాజు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



కాలనీలో ప్రతినిధులతో కలిసి పర్యటిస్తున్న బొమ్మిడి రంగారెడ్డి

**హస్తినాపురం:** కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని రంగారెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొమ్మిడి రంగారెడ్డి అన్నారు. గురువారం కాలనీ ప్రతినిధులతో కలిసి కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మిడి రంగారెడ్డి మాట్లాడుతూ, కాలనీలో కనీస వసతుల ఏర్పాటు కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని, సమస్యల పరిష్కారం కోసం స్థానిక శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

# ప్రతిపక్షాలది సంక్షేమ పథకాల నిలిపే కుట్ర



కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

• కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

**ఆమనగల్లు:** రాష్ట్రంలో దళితబంధు, రైతుబంధు, గృహలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను నిలిపివేయాలని కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో గురువారం కాంగ్రెస్ దిష్టి బొమ్మ దహనం చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై కాంగ్రెస్ దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కాంగ్రెస్ అడ్డుకుంటుందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల సంఘాన్ని తప్పుదోవపట్టిస్తుందని వారు ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు జెడ్పీటీసీ అనురాధ, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పానుగోటి అర్జున్‌రావ్, పట్టణబీ ఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నిట్టి నారాయణ, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు దోనాదుల కుమార్, సయ్యద్ కలీల్, తదితరులు పాల్గొన్నారు.

**అబ్దుల్లాపూర్‌మెట్‌లో..**

**అబ్దుల్లాపూర్‌మెట్:** తెలంగాణ రైతాంగానికి అందించే రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వెయ్యొద్దని రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడాన్ని నిరసిస్తూ అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ వంగేటి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మ దహనం చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాటలను విని మాణిక్ రావు ఠాక్రే రైతులకు నష్టంకలిగే విధంగా ఎన్నికల కమిషన్‌ను సంప్రదించడం బాధాకరమన్నారు. రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొత్తకిషన్‌గౌడ్, ఎంపీటీసీ సాయికుమార్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు పూజారి చక్రవర్తిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోటా వెంకట్‌రెడ్డి, సర్పంచులు చెరుకు కిరణ్ కుమార్‌గౌడ్, తుడుం మల్లేశ్, పారిజాతశేఖర్, గ్రామశాఖ అధ్యక్షుడు గుండె రవీందర్‌లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయం కోసం పని చేస్తా

**ఆమనగల్లు:** కాంగ్రెస్ విజయం కోసం పనిచేస్తానని ఎన్‌ఆర్‌ఐ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రకటించారు. కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిలు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. గత ఏడాదికాలంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు. కాంగ్రెస్ టికెట్ ఆశించినప్పటికీ కసిరెడ్డి నారాయణరెడ్డికి టికెట్ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ విషయంలో తన అనుచరులు, అభిమానులు పోటీ చేయాలని ఒత్తిడి తీసుకువచ్చారని అయినప్పటికీ అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ విజయం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు.



సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డితో కసిరెడ్డి నారాయణరెడ్డి

**సుంకిరెడ్డి నిర్ణయం హర్షణీయం..**

కాంగ్రెస్ విజయానికి కృషి చేస్తానని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రకటించడం పట్ల కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సుంకిరెడ్డి నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు.

**ఇద్దరు చేతులు కలిపారు..**

కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఇద్దరు చేతులు కలిపారు. కల్వకుర్తి కాంగ్రెస్ టికెట్‌ను సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆశించగా కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డికి అధిష్టానం టికెట్ కేటాయించింది. దీంతో తీవ్ర అసంతృప్తికి గురైన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారని అందరు భావించారు. కానీ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు ఇద్దరు ఒక్కటయ్యారు.

**మాడ్గుల:** మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామ పంచాయతీ నాయకులు సంపత్ ఆధ్వర్యంలో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ విజయనికి ప్రతీ కార్యకర్త పనిచేయలని కోరారు.